193765

1. A person invested an amount of ₹ X at the rate of 18% simple interest per annum and an amount of ₹ Y at the rate of 12% simple interest per annum. He received an interest of ₹ 4,320/– at the end of the year. Had he interchanged the amounts invested, he would have received an interest of ₹ 4,680/–. Then $|X - Y| =$

(1) ₹ 9,500/– (2) ₹ 8,000/– (3) ₹ 7,500/– (4) ₹ 6,000/–

ఒక వ్యక్తి సంవత్సరానికి 18% రేటుతో బారువడ్డీకి X రూపాయల మొత్తాన్ని మరియు సంవత్సరానికి 12% రేటుతో బారువడ్డీకి Y రూపాయల మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాడు. సంవత్సరాంతములో అతను 4,320/– రూపాయలను వడ్డీగా పొందాడు. ఆ మొత్తాలను పరస్పరమూ మార్చి ఉంటే అతను 4,680/– రూపాయల వడ్డీని పొంది ఉండేవాడు. అయితే $|X - Y| =$

(1) 9,500 రూపాయలు (2) 8,000 రూపాయలు

(3) 7,500 రూపాయలు (4) 6,000 రూపాయలు

2. The ratio of a principal and the total amount with $r\%$ simple interest rate on that principal after 1 year is $a : b$ then value of $r$ in terms of $a$, $b$ is

ఒక అసలుకు మరియు దానిపై ఒక సంవత్సరం తర్వాత $r\%$ సామాన్య వడ్డీతో అయ్యే మొత్తానికి గల నిష్పత్తి $a : b$ అయితే $r$ విలువ $a$, $b$ ల లో

(1) $\left(\frac{b-a}{a}\right)\times 100$ (2) $\left(\frac{b-a}{b}\right)\times 100$ (3) $\frac{b-a}{b+a}\times 100$ (4) $\frac{b+a}{b-a}\times 100$

3. A person invested ₹18,000 at the rate of 20% compound interest per annum. Then the interest he gets after completing the duration of two years is

ఒక వ్యక్తి 18,000 రూపాయలను ఏడాదికి 20% రేటుతో చక్ర వడ్డీకి పెట్టుబడిగా పెట్టాడు. అప్పుడు రెండు సంవత్సరాల కాల వ్యవధి పూర్తి అయిన తర్వాత అతనికి వచ్చే వడ్డీ

(1) ₹ 7,920 (2) ₹ 4,320 (3) ₹ 6,750 (4) ₹ 8,670

4. A building of initial value Rs. 31,25,000 depreciates in its value every year at the rate of 4% on its value at the beginning of the year. If Rs. $x$ is the value of the building at the end of 3 years and Rs. $y$ is the value of the land which appreciates at the rate of 5% compoundingly and the value of the land initially is Rs. 32,00,000 then $y - x =$

31,25,000 రూపాయల విలువ కల్గిన ఒక భవనం విలువ యొక్క తరుగుదల ప్రతి సంవత్సరం ఆ సంవత్సర ప్రారంభంలో ఉన్న దాని విలువ పై 4% రేటు చొప్పున ఉంటుంది. 3 సంవత్సరాల తర్వాత ఆ భవనం విలువ $x$ రూపాయలు మరియు ప్రారంభంలో 32,00,000 రూపాయల విలువ కల్గి 5% పెరుగుదల రేటు చక్రీయంగా కల్గిన స్థలం విలువ $y$ రూపాయలైతే, $y - x =$

(1) 609700 (2) 939600 (3) 600000 (4) 508900

5. If $T_n = T_{n-1} + T_{n-2}\ \forall n \ge 3$ and $T_1 = T_2 = 1$ then $T_1 + T_2 + \ldots + T_{10} =$

$T_n = T_{n-1} + T_{n-2}\ \forall n \ge 3$ మరియు $T_1 = T_2 = 1$ అయితే $T_1 + T_2 + \ldots + T_{10} =$

(1) $T_{11} + 4$ (2) $T_{12} - 1$ (3) $T_{12} + 1$ (4) $T_9 + T_{11}$

6. Certain amount '$x$' is distributed to three persons A, B, C. A gets 25% share of $x$. Twice the difference of B and C is equal to the share of A. Then the ratio in which A, B, C get the amounts is

A, B, C వ్యక్తులకు కొంత మొత్తం $x$ పంచబడింది. $x$ లో 25% వాటాను A పొందాడు. A వాటా B మరియు C వాటాల భేదమునకు రెండు రెట్లు అయితే, A, B, C లు పొందే మొత్తాల నిష్పత్తి.

(1) 26:72:59 (2) 4:7:5 (3) 8:13:9 (4) 2:7:6

---

7. The averages of 3 different data $D_1$, $D_2$, $D_3$ are 30, 40, 50 respectively. If the average of $D_1$ and $D_2$ together is 38 and that of $D_2$ and $D_3$ together is 42, then the average of the three data $D_1$, $D_2$ and $D_3$ together is

$D_1$, $D_2$, $D_3$ అనే మూడు విభిన్న దత్తాంశాల సగటులు వరుసగా 30, 40, 50. $D_1$ మరియు $D_2$ ల సంయుక్త సగటు 38 మరియు $D_2$ మరియు $D_3$ ల సంయుక్త సగటు 42 అయితే $D_1$, $D_2$ మరియు $D_3$ ల మూడింటికీ సగటు

(1) 44.53 (2) 42 (3) 43.12 (4) 40

---

8. In a police battalion of 600 police, the average height is 150 cm. Later it is discovered that for $x$ policemen heights are copied wrongly as 160 cm instead of 190 cm. By taking the Correct heights, the average is increased to 155 cm. Then $x$ =

600 మంది పోలీసులు ఉన్న ఒక పోలీస్ బెటాలియన్ లోని వాళ్ళ సరాసరి ఎత్తు 150 సెం. మీ. తర్వాత, వారిలో $x$ మంది పోలీస్ వారి ఎత్తులు 190 సెం. మీ. బదులుగా 160 సెం. మీ. గా వ్రాయబడినది అని కనుగొన్నారు. సరి అయిన ఎత్తులు తీసుకుంటే, వారి సరాసరి ఎత్తు 155 సెం. మీ. లకు పెరిగింది. అప్పుడు $x$ =

(1) 120 (2) 100 (3) 180 (4) 150

---

9. The marked price of a newly arrived article shows an increase of 15% on its cost price. Later this marked price was decreased by 20% as the article is outdated. If the cost price of the article is ₹1,200 then the profit or loss for the shopkeeper with the current selling price is

(1) 5% loss (2) 8% loss (3) 10% gain (4) 7% gain

కొత్తగా వచ్చి చేరిన ఒక వస్తువు యొక్క ప్రకటిత వెల దాని కొన్న వెలపై 15% ఎక్కువగా చూపిస్తున్నది. ఆ వస్తువు యొక్క కాలం చెల్లిన తరువాత దాని ప్రకటిత వెలను 20% తగ్గించారు. ఆ వస్తువు యొక్క కొన్న వెల 1200 రూపాయలయితే ప్రస్తుత అమ్మకపు వెలతో ఆ దుకాణాదారునికి వచ్చే లాభము లేదా నష్టము.

(1) 5% నష్టం (2) 8% నష్టం (3) 10% లాభం (4) 7% లాభం

---

10. A sum of ₹ 5,600 is distributed among 12 people consisting of men, women and children. The ratio of the total amounts given to all men, all women and all children is 9 : 4 : 1. But the ratio of the amounts received by each man, woman and child is 3 : 2 : 1. Then the amount received by each women is

(1) ₹250 (2) ₹300 (3) ₹400 (4) ₹450

పురుషులు, స్త్రీలు మరియు పిల్లలు గల 12 మంది వ్యక్తులకు 5,600 రూపాయల మొత్తాన్ని పంపిణీ చేశారు. పురుషులందరికి, స్త్రీలందరికి మరియు పిల్లలందరికి ఇచ్చిన సొమ్ము మొత్తాల నిష్పత్తి 9 : 4 : 1. కానీ ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ మరియు ప్రతి పిల్లవాడికి వ్యక్తి గతంగా అందిన మొత్తాల నిష్పత్తి 3 : 2 : 1. అయితే ప్రతి స్త్రీ కి అందిన సొమ్ము.

(1) 250 రూపాయలు (2) 300 రూపాయలు (3) 400 రూపాయలు (4) 450 రూపాయలు

11. A shopkeeper sells his goods at 30% profit on cost price. Due to an error in weighing machine, it weighs 20% more than what it displays on its screen. Then the profit or loss he gets is

(1) $8\frac{1}{3}$ % profit (2) 10% profit (3) 10% loss (4) $8\frac{1}{3}$ % loss

ఒక దుకాణదారుడు అతని వస్తువులను కొన్న ధరపై 30% లాభంతో విక్రయిస్తాడు. తూకపు యంత్రంలో గల దోషం వల్ల దాని తెరపై కన్పించే బరువు కన్నా 20% ఎక్కువ బరువును తూచుతుంది. అప్పుడు అతనికి వచ్చే లాభం లేదా నష్టం

(1) $8\frac{1}{3}$ % లాభము (2) 10% లాభము (3) 10% నష్టము (4) $8\frac{1}{3}$ % నష్టము

12. A Shopkeeper sells an article by offering 24% discount on the marked price and there by gets a loss of 5%. If he does not offer the discount, then the gain/loss he gets is

(1) 20% gain (2) 29% loss (3) 25% gain (4) 21% loss

ఒక దుకాణ దారుడికి ప్రకటిత వెలపై 24% రాయితీపై ఒక వస్తువును అమ్మితే, 5% నష్టం వచ్చింది. రాయితీ లేకుండా అమ్మితే వచ్చే లాభం లేదా నష్టం.

(1) 20% లాభం (2) 29% నష్టం (3) 25% లాభం (4) 21% నష్టం

13. A can complete a piece of work in 18 days and B can complete the same work in 12 days. Both begin the work together but after some days, B leaves the work. If A finishes the remaining work in 3 days, then the number of days B worked is

A ఒక పనిని 18 రోజులలోనూ మరియు B అదే పనిని 12 రోజులలోనూ పూర్తి చేయగలరు. ఇద్దరూ పనిని ప్రారంభిస్తారు కానీ కొన్ని రోజుల తరువాత B ఆ పనిని వదిలి వేస్తాడు. మిగిలిన పనిని 3 రోజుల్లో A పూర్తి చేస్తే, B పని చేసిన దినాల సంఖ్య

(1) 5 (2) 8 (3) 4 (4) 6

14. 14 men can do a work in 18 days. 15 women can do the same work in 24 days. If 14 men work for first 3 days and 10 women work after that for 3 days, then the ratio of the time taken by 7 men alone and the time taken by 5 women alone to complete the remaining work is

14 మంది పురుషులు ఒక పనిని 18 రోజులలో చేయగలరు. 15 మంది స్త్రీలు అదే పనిని 24 రోజులలో చేయగలరు. 14 మంది పురుషులు మొదటి 3 రోజులు పని చేసి, తదుపరి 3 రోజులు 10 మంది స్త్రీలు పని చేస్తే, మిగిలిన పనిని 7 మంది పురుషులు మాత్రమే పూర్తి చేసే కాలం, 5 మంది స్త్రీలు మాత్రమే పూర్తి చేసే కాలముల నిష్పత్తి

(1) 2 : 3 (2) 3 : 4 (3) 1 : 3 (4) 1 : 2

15. A alone can do a piece of work in 10 days and B alone can do the same work in 15 days. A and B agreed to complete the work for ₹30,000. With the help of C, they completed the work in 5 days. Then the amount to be paid to C is

(1) $\frac{1}{3}$ of the amount to be paid to B. (2) Equal to the amount to be paid to B.

(3) $\frac{1}{2}$ of the amount to be paid to A. (4) $\frac{1}{3}$ of the amount to be paid to A.

ఒక పనిని A ఒక్కడే 10 రోజులలో చేయగలడు మరియు అదే పనిని B ఒక్కడే 15 రోజులలో చేయగలడు. A, B లు 30,000 రూపాయలకు ఆ పనిని పూర్తి చేయడానికి అంగీకరించారు. C సహాయంతో వారు ఆ పనిని 5 రోజులలో పూర్తి చేసారు. అయితే C కి చెల్లించే మొత్తం

(1) B కి చెల్లించే మొత్తంలో $\frac{1}{3}$ వ వంతు. (2) B కి చెల్లించే మొత్తానికి సమానం.

(3) A కి చెల్లించే మొత్తంలో $\frac{1}{2}$ వ వంతు. (4) A కి చెల్లించే మొత్తంలో $\frac{1}{3}$ వ వంతు.

16. If $22\frac{1}{2}$% increase of a number is 98, then $22\frac{1}{2}$% decrease of that number is

ఒక సంఖ్యలో $22\frac{1}{2}$% పెరుగుదల 98 అయితే, ఆ సంఖ్యలో $22\frac{1}{2}$% తగ్గుదల

(1) 49 (2) 53 (3) 62 (4) 45

17. A man started 10 minutes late from his home to his office. He travelled at a speed of $1\frac{1}{4}$ times of his usual speed and reached his office in time. Then the time taken by the man to reach his office at his usual speed is (in minutes)

ఒక వ్యక్తి తన ఇంటినుండి తన ఆఫీసుకు 10 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరాడు. అతని సాధారణ వేగానికి $1\frac{1}{4}$ రేట్ల వేగంతో ప్రయాణించి సరియైన సమయానికి తన ఆఫీసుకు చేరుకున్నాడు. అయితే అతని సాధారణవేగంతో తన ఆఫీసుకు చేరుకోవడానికి అతను తీసుకొనే సమయం (నిమిషాలలో)

(1) 50 (2) 60 (3) 45 (4) 75

18. Two persons P and Q started travelling towards each other at two places A and B respectively at 7 AM. The speeds of P and Q are in the ratio 4 : 5. Somewhere between A and B they met at C and spent some time together. From C at 8.07 AM P and Q started travelling towards B and A respectively. If P reaches B by 9.12 AM, the time they spent at C together is

(1) 12 min (2) 15 min (3) 17 min (4) 20 min

ఉదయం 7 గంటలకు P మరియు Q లు వరుసగా A మరియు B స్థానాల నుంచి ఒకరి వైపుకు ఇంకొకరు బయలు దేరారు. P మరియు Q ల వేగాల నిష్పత్తి 4 : 5. A మరియు B ల మధ్య C అనే చోట వారు కలుసుకొని కొంత సమయం గడిపారు. C నుండి ఉదయం 8.07 గంటలకు P మరియు Q లు వరుసగా B మరియు A ల వైపుకు బయలు దేరారు. B ని ఉదయం 9.12 గంటలకు P చేరితే, C వద్ద వాళ్ళు కలిసి గడిపిన సమయం.

(1) 12 నిముషాలు (2) 15 నిముషాలు (3) 17 నిముషాలు (4) 20 నిముషాలు

19. The time between 7 and 8 O'clock when the minute hand is 5 minutes behind the hour hand is

(1) $30\frac{2}{11}$ min. past 7 O'clock (2) $32\frac{8}{11}$ min. past 7 O'clock

(3) $43\frac{7}{11}$ min. past 7 O'clock (4) $31\frac{3}{11}$ min. past 7 O'clock

7 మరియు 8 గంటల మధ్య నిమిషాల ముల్లు గంటల ముల్లు కంటే 5 నిమిషాలు వెనుక ఉండే సమయం.



(1) 7 గంటల $30\frac{2}{11}$ నిముషాలు (2) 7 గంటల $32\frac{8}{11}$ నిముషాలు

(3) 7 గంటల $43\frac{7}{11}$ నిముషాలు (4) 7 గంటల $31\frac{3}{11}$ నిముషాలు

20. If $m$ and $n$ are the number of rotations of hour-hand and minute hand of a clock respectively in 72 hours, then $n-m=$

ఒక గడియారంలో 72 గంటలలో గంటల ముల్లు, నిమిషాల ముల్లులు వరుసగా $m$ మరియు $n$ సార్లు పూర్తి భ్రమణం చేస్తే $n-m=$

(1) 66 (2) 72 (3) 24 (4) 56

21. Three persons X, Y and Z are employed to do a piece of work. X and Y together completed $\frac{21}{25}$ part of the work. Y and Z together completed $\frac{8}{25}$ part of the work. If all the 3 agreed to complete the work for ₹3,250, then the amount X receives more than that of Z is

ఒక పనిని పూర్తి చేయడానికి ముగ్గురు వ్యక్తులు X, Y మరియు Z లు నియమింపబడ్డారు. X మరియు Y లు కలిసి $\frac{21}{25}$ భాగం పనిని పూర్తి చేసారు. Y మరియు Z లు కలిపి $\frac{8}{25}$ భాగం పనిని పూర్తి చేసారు. ఆ పనిని పూర్తి చేయడానికి ఆ ముగ్గురూ 3,250 రూపాయలకు ఒప్పందం కుదుర్చుకుంటే Z కంటే X కు ఎక్కువగా వచ్చే మొత్తం.

(1) 2,210 (2) 520 (3) 1,690 (4) 1,170

22. In 2022 August 15th is on Monday. Then the day of the week on which Republic day will be celebrated in the year 2024 is

(1) Tuesday (2) Wednesday (3) Thursday (4) Friday

2022 ఆగష్టు 15 సోమవారం అయితే, 2024 వ సంవత్సరంలో గణతంత్ర దినోత్సవం జరుపుకునేది వారంలోని ఏ రోజౌతుందో ఆ రోజు

(1) మంగళవారం (2) బుధవారం (3) గురువారం (4) శుక్రవారం

---

23. A person P started a business with ₹5,00,000. After 3 months, another person Q joined P with ₹4,00,000 in the business. At the end of the year, out of the total profit Q received a total of ₹50,000 including 20% of the profit for managing the business. Then the amount P received is

P అనే ఒక వ్యక్తి 5,00,000 రూపాయలతో ఒక వ్యాపారాన్ని ప్రారంభించాడు. 3 నెలల తరువాత 4,00,000 రూపాయలతో Q అనే మరొక వ్యక్తి P తో వ్యాపారంలో చేరాడు. సంవత్సరాంతంలో మొత్తం లాభం నుండి వ్యాపారాన్ని నిర్వహించినందుకు గానూ లాభంలో 20% తో కలుపుకొని మొత్తంగా 50,000 రూపాయలను Q పొందాడు. అయితే P పొందిన సొమ్ము

(1) ₹ 45,000 (2) ₹ 55,000 (3) ₹ 60,000 (4) ₹ 50,000

---

24. A, B, and C started a business with investments of ₹ 4,200, ₹ 8,400, ₹ 5,400 respectively. At the end of the year they got a profit of ₹ 6,000 and they reinvested their profits in the business. At the end of next year the ratio in which they get their profits is

A, B, C లు వరుసగా ₹ 4,200, ₹ 8,400, ₹ 5,400 పెట్టుబడులతో ఒక వ్యాపారాన్ని ప్రారంభించారు. సంవత్సరాంతంలో వారికి ₹ 6,000 లాభం వచ్చింది. వారి లాభాలను వ్యాపారంలో తిరిగి పెట్టుబడిగా పెట్టారు. తదుపరి సంవత్సరం లో వారు పొందే లాభాల నిష్పత్తి.

(1) 7:14:9 (2) 8:11:17 (3) 23:54:69 (4) 29:56:36

---

25. A rectangular plot of dimensions 210 meters × 120 meters is divided into 4 equal parts by two roads each of width 12 meters running in the middle of it, one parallel to the length and the other parallel to the breadth. Then the area of each part is (in Sq. meters)

210 మీ × 120 మీ లు కొలతలుగా గల ఒక దీర్ఘ చతురస్రాకారపు స్థలం యొక్క పొడవుకు, వెడల్పుకు సమాంతరంగా ఉంటూ స్థలానికి మధ్యగా వెలుతున్న 12 మీ. ల వెడల్పు గల రెండు రోడ్లు ఆ స్థలాన్ని 4 సమాన భాగాలుగా విభజిస్తున్నాయి. అయితే ఒక్కొక్క భాగం యొక్క వైశాల్యం (చ.మీటర్లలో)

(1) 10,692 (2) 6,300 (3) 3,816 (4) 5,346

---

26. For a square, the lengths of its side and diagonal are equal to the diameters of two unequal circles; The ratio of the areas of the smaller circle and larger circle is

ఒక చతురస్రం యొక్క భుజము మరియు వికర్ణముల పొడవులు రెండు అసమాన వృత్తాల వ్యాసాలకు సమానమైతే, చిన్న వృత్తం మరియు పెద్ద వృత్తాల వైశాల్యాల నిష్పత్తి

(1) 2:3 (2) 1:3 (3) 1:2 (4) 2:5

---

27. After 2022, the next immediate calendar year which will be same as 2022 is

2022 సంవత్సరంలాగా యథాతథంగా ఉండే క్యాలెండర్ సంవత్సరం, 2022 తరువాత వెంటనే వచ్చే సంవత్సరం.

(1) 2032 (2) 2033 (3) 2026 (4) 2028

28. A solid cone is melted and with that entire material a sphere is made having volume of 38,808 $cm^3$. If the radius of the cone and sphere are equal, then height of the cone (in centimeters) is

ఒక శంకువును కరిగించి ఆ మొత్తం పదార్థంతో ఘనపరిమాణం 38,808 $cm^3$ ఉన్న ఒక గోళాన్ని తయారు చేశారు. శంకువు వ్యాసార్థం, గోళం వ్యాసార్థాలు సమానం అయితే, శంకువు ఎత్తు (సెంటి మీటర్లలో).

(1) 42 (2) 25 (3) 84 (4) 36

29. Pipe A can fill a tank in 30 minutes and Pipe B can fill it in 45 minutes. But third Pipe C can empty a full tank in 15 minutes. A and B are kept open for 15 minutes in the beginning and then C is also opened. Since then the time required (in minutes) to empty the tank is

ఒక ట్యాంకును A అనే పైపు 30 నిమిషాలలోనూ, B అనే పైపు 45 నిమిషాలలోనూ నింపగలవు. కానీ మూడవ పైపు C నిండు ట్యాంకును 15 నిమిషాలలో ఖాళీ చేయగలదు. మొదట 15 నిమిషాల వరకు A, B లను తెరచి ఉంచారు. తరువాత C ని కూడా తెరిచారు. అప్పటి నుండి ట్యాంకు ఖాళీ కావడానికి కావలసిన సమయం (నిమిషాలలో).

(1) 15 (2) 45 (3) 75 (4) 90

30. Two inlet pipes A and B working together for 4 hours fill 72 units of water in a tank having capacity 160 units. If A alone can fill the tank in 20 hours, the time taken by B alone to fill the tank is

(1) 25 hours (2) 15 hours (3) 21 hours (4) 16 hours

160 యూనిట్లు సామర్థ్యం గల తొట్టెని A మరియు B గొట్టాలు కలిసి 4 గంటలలో 72 యూనిట్ల నీటితో నింపుతాయి. A ఒక్కటే తొట్టెను 20 గంటలలో నింపితే, B ఒక్కటే తొట్టెను నింపే సమయము.

(1) 25 గంటలు (2) 15 గంటలు (3) 21 గంటలు (4) 16 గంటలు

31. Two trains run on parallel tracks at 126 kmph and 108 kmph. When they are running in opposite directions they cross each other completely in 5 seconds and when they are running in the same direction a passenger sitting in the faster train sees that the other train passes completely in 30 seconds. Then the length of the faster train is (in meters)

రెండు రైళ్లు సమాంతర పట్టాలపై గంటకు 126 కి. మీ. మరియు 108 కి. మీ. వేగంతో పరుగెడుతున్నాయి. అవి వ్యతిరేక దిశలలో పరుగెడుతున్నపుడు అవి ఒకదానినొకటి పూర్తిగా దాటడానికి 5 సెకండ్లు పడుతుంది. మరియు ఒకే దిశలో పరుగెడుతున్నపుడు, ఎక్కువ వేగంతో వెళుతున్న రైలులో కూర్చున్న ఒక ప్రయాణికుడు రెండవ రైలును తను పూర్తిగా దాటివెళ్ళడానికి 30 సెకండ్లు పట్టిందని గమనించాడు. అయితే ఎక్కువ వేగంతో వెళ్ళే రైలు పొడవు (మీటర్లలో)

(1) 150 (2) 200 (3) 175 (4) 225

32. A train of 450 meters long moving with a speed of 65 km/hr crosses a man travelling in some direction of the train in 27 seconds. Then the speed with which the man moving and his direction is

(1) 15 kmph; Same direction
(2) 15 kmph; Opposite direction
(3) 5 kmph; Same direction
(4) 5 kmph; Opposite direction

450 మీటర్ల పొడవు కల్గిన రైలు గంటకు 65 కి. మీ. వేగంతో ప్రయాణిస్తూ 27 సెకనులలో ఒక దిశలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తిని దాటుతుంది. ఆ వ్యక్తి ప్రయాణించే వేగం మరియు ప్రయాణించే దిశ.

(1) గంటకు 15 కి. మీ; ఒకే దిశ
(2) గంటకు 15 కి. మీ; వ్యతిరేక దిశ
(3) గంటకు 5 కి. మీ; ఒకే దిశ
(4) గంటకు 5 కి. మీ; వ్యతిరేక దిశ

33. Two cubes, each of volume 4,096 c.c., are joined to form a cuboid. Then the difference between the surface area of the cuboid and the total surface area of the two cubes is (in sq.cm)

ఒక్కొక్కటి 4,096 ఘ. సెం. మీ. ఘనపరిమాణం కలిగిన రెండు ఘనాలను కలిపి ఒక దీర్ఘ ఘనాన్ని ఏర్పరిచారు. అప్పుడు దీర్ఘఘనం యొక్క ఉపరితల వైశాల్యం మరియు రెండు ఘనాల ఉపరితల వైశాల్యాల మొత్తానికి గల బేధం (చ. సెం. మీ. లలో)

(1) 512 (2) 256 (3) 1,024 (4) 1,536

34. In a mixture of acid and water, if 1 liter of water is added, then the new mixture contains 20% acid. When 1 liter of acid is added to the new mixture, the acid in the resulting mixture is $33\frac{1}{3}\%$. The percentage of acid in the original mixture is

ఆమ్లము (acid) మరియు నీరుల మిశ్రమంలో 1 లీటరు నీటిని కలిపితే ఈ కొత్త మిశ్రమంలో 20% ఆమ్లము ఉంది. ఈ కొత్త మిశ్రమానికి 1 లీటరు ఆమ్లము కలిపితే ఫలిత మిశ్రమములో $33\frac{1}{3}\%$ ఆమ్లము ఉంటుంది. ప్రారంభములోని మిశ్రమంలో గల ఆమ్లశాతం

(1) 50 (2) $22\frac{1}{2}$ (3) 25 (4) $37\frac{1}{2}$

35. The speed of a motor boat in still water is 50kmph. If the motor boat travels 60 km against the stream in 1hr 30 minutes, then the time taken by the boat to cover 100 km along the stream is (in minutes)

నిశ్చలమైన నీటిపై ఒక మోటార్ పడవ యొక్క వేగం గంటకు 50 కి. మీ. 1 గంట 30 నిమిషాలలో ప్రవాహానికి ఎదురుగా ఆ మోటార్ పడవ 60 కి. మీ. ప్రయాణిస్తే, ప్రవాహం వెంబడి ఆ పడవ 100 కి. మీ. ప్రయాణించడానికి పట్టే సమయం (నిమిషాలలో)

(1) 130 (2) 110 (3) 135 (4) 100

36. A Motor Boat travelled to a point B from A and returned to A. The speed of the stream is 3 km/hr. If distance between A and B is 2 km and total time taken to the round trip is 30 minutes, then speed of the motor boat in still water is

A నుండి B కి ఒక మోటారు పడవ ప్రయాణించి తిరిగి A కు చేరుకుంది. ప్రవాహ వేగం గంటకు 3 కి. మీ. లు. A, B ల మధ్య దూరం 2 కి. మీ. మరియు పూర్తి ప్రయాణానికి పట్టిన సమయం 30 నిమిషాలు అయితే, నిశ్చల నీటిపై పడవ వేగం.

(1) 8 km/hr (2) 1 km/hr (3) 9 km/hr (4) 6 km/hr

37. In a race of 1200 meters, A can beat B by 120 meters and in a race of 800 meters B can beat C by 40 meter. In a race of 400 meters by how many meters can A beat C ?

1200 మీ. ల పరుగు పందెంలో B ని A 120 మీ. ల తేడాతో ఓడించగలడు మరియు 800 మీ. ల పరుగు పందెంలో C ని 40 మీ. ల తేడాతో B ఓడించగలడు. 400 మీ. ల పరుగు పందెంలో C ని ఎన్ని మీటర్ల తేడాతో A ఓడించగలడు ?

(1) 58 (2) 42 (3) 60 (4) 54

38. In three different vessels A, B and C, a syrup and water are mixed in the ratios of 2:3, 3:5 and 5:7 respectively. 15 liters of mixture taken from A, 16 liters of mixture taken from B and $x$ liters of mixture taken from C are mixed in a new vessel to have the ratio of syrup and water as 2:3 then $x$ =

మూడు విభిన్న పాత్రలు A, B మరియు C లలో ఒక సిరప్ మరియు నీటిని వరుసగా 2 : 3, 3 : 5 మరియు 5 : 7 నిష్పత్తులలో కలిపినారు. A నుండి 15 లీటర్ల మిశ్రమాన్ని, B నుండి 16 లీటర్ల మిశ్రమాన్ని మరియు C నుండి $x$ లీటర్ల మిశ్రమాన్ని తీసుకుని ఒక కొత్త పాత్రలో సిరప్ మరియు నీటి నిష్పత్తి 2:3 అయ్యేటట్లుగా కలిపినారు. అయితే $x$ =

(1) 24 (2) 20 (3) 18 (4) 17

39. The present age of A is twice the age of B. 15 years ago the age of A was thrice the age of B. Then 25 years ago the age of A was

(1) 7 times the age of B. (2) 6 times the age of B.

(3) 5 times the age of B. (4) 4 times the age of B.

A యొక్క ప్రస్తుత వయస్సు B యొక్క వయస్సుకు రెండు రెట్లు. 15 సంవత్సరాల క్రితం A యొక్క వయస్సు B యొక్క వయస్సుకు మూడు రెట్లు. అయితే 25 సంవత్సరాల క్రితం A యొక్క వయస్సు

(1) B యొక్క వయస్సుకు 7 రెట్లు. (2) B యొక్క వయస్సుకు 6 రెట్లు.

(3) B యొక్క వయస్సుకు 5 రెట్లు. (4) B యొక్క వయస్సుకు 4 రెట్లు.

---

40. The ratio of ages of Ram and Rahim after 5 years from now is 11 : 10. The ratio of their ages 4 years ago was 8 : 7. The ratio of their present ages is

రామ్, రహీమ్ ల వయస్సుల నిష్పత్తి 5 సంవత్సరాల తర్వాత 11 : 10. 4 సంవత్సరాల ముందు వారి వయస్సుల నిష్పత్తి 8 : 7. వారి ప్రస్తుత వయస్సుల నిష్పత్తి.

(1) 19:17 (2) 1:1 (3) 28:25 (4) 21:25

---

41. The cost price of an article B is 25% more than that of an article A. Articles A and B are marked up by 30% and 20% respectively. Article A is sold at a discount of 10% and article B is sold at a discount of 5%. If the selling price of article A is ₹ 51 less than the selling price of article B, then the cost price of article B is

B అనే ఒక వస్తువు యొక్క కొన్న ధర A అనే వస్తువు యొక్క కొన్న ధర కంటే 25% ఎక్కువ. A, B వస్తువుల ధరలు వరుసగా 30% మరియు 20% ఎక్కువగా ప్రకటితమైనాయి. A అనే వస్తువు 10% తగ్గింపుతోనూ, B అనే వస్తువు 5% తగ్గింపుతోనూ విక్రయించారు. A అనే వస్తువు యొక్క అమ్మకపు ధర B అనే వస్తువు యొక్క అమ్మకపు ధర కంటే 51 రూపాయలు తక్కువైతే B అనే వస్తువు యొక్క కొన్న ధర.

(1) ₹200 (2) ₹250 (3) ₹260 (4) ₹300

---

42. The cost price of an article is 64% of the marked price. If the article is sold for 12% discount on the marked price, then the profit percent is

ఒక వస్తువు కొన్న ధర ప్రకటిత ధరలో 64% ప్రకటిత ధరపై 12% రాయితీ ఇచ్చి ఆ వస్తువును అమ్మితే లాభ శాతం

(1) 48 (2) 28.5 (3) 37.5 (4) 25

---

43. In one kilometre race, A can give B a start of 100 m and can give C a start of 200 meter B can give 20 min to C over a race of 200 metres. The time taken by B to run 200 meters

(1) $\frac{10}{4}$ min (2) $\frac{1}{4}$ min (3) $\frac{90}{4}$ min (4) $\frac{25}{4}$ min

ఒక కిలోమీటర్ పరుగు పందెంలో A, B ని 100 మీటర్ల లోను C ని 200 మీటర్లలోను ఓడించగలడు. 200 మీటర్ల పందెంలో B, C ని 20 నిముషాల తేడాతో ఓడించగలడు. 200 మీటర్ల దూరం పరుగెత్తడానికి B కి పట్టిన సమయం

(1) $\frac{10}{4}$ నిముషాలు (2) $\frac{1}{4}$ నిముషాలు (3) $\frac{90}{4}$ నిముషాలు (4) $\frac{25}{4}$ నిముషాలు

---

44. A 25 digit number is such that its extreme digits are same and all other 23 digits are same but different from extreme digits. If that number is divisible by 11, then end digit can't be

ఒక 25 అంకెలు గల సంఖ్యలో చివరి కొనల అంకెలు సమానంగా ఉంటాయి. మిగిలిన 23 అంకెలు సమానంగా ఉంటూ చివరి కొనల అంకెలకు భిన్నంగా ఉంటాయి. ఆ సంఖ్య 11చే భాగింపబడితే, చివరి అంకె కాదగని అంకె

(1) 9 (2) 8 (3) 5 (4) 4

---

45. Let G be the GCD of three numbers 3,780, 3,465 and 3,003 and L be the LCM of 3,465 and 3,003. Then $\frac{L}{33G}$ =

3,780, 3,465 మరియు 3,003 అనే మూడు సంఖ్యల గ. సా. భా. G మరియు 3,465 మరియు 3,003 యొక్క క. సా. గు. L అయితే $\frac{L}{33G}$ =

(1) 65 (2) 780 (3) 455 (4) 429

---

46. If the sum of the fractions $12\frac{1}{3}, 10\frac{5}{6}$ is $x$ and the sum of the fractions $7\frac{2}{3}, 1\frac{4}{7}$ is $y$ then $x-y=$

$12\frac{1}{3}, 10\frac{5}{6}$ అనే భిన్నముల మొత్తం $x$ మరియు $7\frac{2}{3}, 1\frac{4}{7}$ అనే భిన్నముల మొత్తం $y$ అయితే $x-y=$

(1) $14\frac{1}{4}$ (2) $13\frac{13}{14}$ (3) $13\frac{11}{14}$ (4) $14\frac{3}{14}$

---

47. If the digit in the units place of the square of an integer is $x$, then the sum of all possible distinct values of $x$ is

ఒక పూర్ణాంకము యొక్క వర్గంలో ఒకట్ల స్థానంలో అంకె $x$ అయితే, $x$ కు సాధ్యపడే అన్ని విభిన్న విలువల యొక్క మొత్తం

(1) 25 (2) 27 (3) 28 (4) 32

---

48. $\left(\sqrt[3]{-2197} \times \sqrt[3]{-125} \div \sqrt[3]{\frac{27}{512}}\right) + \frac{2}{3} =$

(1) 174 (2) $\sqrt[3]{131}$ (3) $\frac{7}{3}$ (4) $12\sqrt[3]{3}$

---

49. If $x$ is an integer satisfying the equation $9x^{2/3} + 9x^{-2/3} = 82$ then $\sqrt{12 + 2\sqrt{x}}$ =

$x$ అనేది $9x^{2/3} + 9x^{-2/3} = 82$ అనే సమీకరణాన్ని తృప్తి పరిచే ఒక పూర్ణసంఖ్య అయితే $\sqrt{12 + 2\sqrt{x}}$ =

(1) $1+\sqrt{11}$ (2) $3+\sqrt{3}$ (3) $\sqrt{3}+\sqrt{5}$ (4) $2+\sqrt{8}$

---

50. The set of all perfect numbers and twin primes among the numbers 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 is

1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 సంఖ్యలలోని సంపూర్ణ సంఖ్యలు మరియు యుగ్మ(కవల) ప్రధాన సంఖ్యలన్నింటి సమితి

(1) $\{1, 2, 3, 4, 5, 7, 9\}$ (2) $\{1, 3, 4, 5, 7, 9\}$ (3) $\{3, 4, 5, 7, 9\}$ (4) $\{3, 5, 6, 7\}$

51. Identify the venn diagram which best represent the relation between triangles, equilateral triangles, right angled triangles, isosceles triangles.

త్రిభుజములు, సమబాహు త్రిభుజములు, లంబకోణ త్రిభుజములు, సమద్విబాహు త్రిభుజముల మధ్య సంబంధాన్ని సూచించే సరియైన వెన్ పటమును గుర్తించండి.

(1) 

(2) 

(3) 

(4) 

52. A ranks 13[th] from the top and B ranks 17[th] from the bottom in a class. If the rank of C is 5 ranks below A and 5 ranks above B, then the number of students of the class is

ఒక తరగతిలో A పైనుండి 13 వ స్థానంలోనూ మరియు B క్రింది నుండి 17 వ స్థానంలోనూ ఉన్నారు. C యొక్క స్థానం A కి 5 స్థానాలు దిగువన మరియు B కి 5 స్థానాలు ఎగువన ఉంటే, ఆ తరగతిలోని విద్యార్థుల సంఖ్య.

(1) 39 (2) 29 (3) 19 (4) 30

53. In the following diagram, if triangle represents Cricket players, circle represents Football players, rectangle represents Hockey players and rhombus represents Tennis players, then the difference between the number of players who can play all the games except Hockey and the number of players who can play all the four games is equal to




(1) Number of players who can play all the games except Tennis.
(2) Number of players who can play only Tennis.
(3) Number of players who can play only Hockey.
(4) Number of players who can play all the games except Football.

పై పటంలో త్రిభుజం క్రికెట్ ఆటగాళ్ళను, వృత్తం ఫుట్ బాల్ ఆటగాళ్ళను, దీర్ఘ చతురస్రం హాకీ ఆటగాళ్ళను మరియు సమలంబ చతుర్భుజం టెన్నిస్ ఆటగాళ్ళను సూచిస్తే, హాకీ తప్ప మిగిలిన అన్ని ఆటలను ఆడగల ఆటగాళ్ళ సంఖ్యకు, నాలుగు ఆటలూ ఆడగల ఆటగాళ్ల సంఖ్యకు గల భేదం

(1) టెన్నిస్ తప్ప మిగిలిన అన్ని ఆటలు ఆడగల ఆటగాళ్ళ సంఖ్యకు సమానం
(2) కేవలం టెన్నిస్ మాత్రమే ఆడగల ఆటగాళ్ళ సంఖ్యకు సమానం
(3) కేవలం హాకీ మాత్రమే ఆడగల ఆటగాళ్ళ సంఖ్యకు సమానం
(4) ఫుట్ బాల్ తప్ప మిగిలిన అన్ని ఆటలు ఆడగల ఆటగాళ్ళ సంఖ్యకు సమానం

54. A, B, C, D, E, F are sitting around a circular table in a park. A and F are facing the centre of the table and the remaining are facing the direction opposite to the centre. D is sitting second to the left of B. F is sitting second to the right of A. There is only one person between B and C. Then the person sitting to immediate right of F is

ఒక ఉద్యాన వనంలో గల ఒక గుండ్రని బల్ల చుట్టూ A, B, C, D, E, F లు కూర్చొని ఉన్నారు. A మరియు F లు బల్ల కేంద్రానికి అభిముఖంగానూ, మిగిలిన వారు కేంద్రానికి ఎదురుగానున్న దిశకు అభి ముఖంగాను కూర్చొని ఉన్నారు. B కి ఎడమ వైపున ఉన్న రెండవ వ్యక్తి D. A కి కుడి వైపున ఉన్న రెండవ వ్యక్తి F. B, C మధ్య కేవలం ఒక వ్యక్తి మాత్రమే ఉన్నారు. అయితే F కు కుడి వైపున ప్రక్కనే కూర్చున్న వ్యక్తి

(1) D (2) B (3) A (4) C

55. 5 persons A, B, C, D, E are sitting at the corners of square shaped garden and one is at the centre. A is adjacent to C; B, E, D are not on a line; A and D are equidistant from C; A, E, D are not on a line. Then the persons sitting at the corners are

చతురస్ర ఆకారంలో ఉన్న పచ్చిక బయలు మూలల వద్ద మరియు మధ్యలో 5 గురు వ్యక్తులు A, B, C, D, E లు కూర్చున్నారు. A కు ప్రక్కన C ఉన్నాడు. B, E, D లు ఒక రేఖ పై లేరు; A మరియు D లు C కు సమాన దూరంలో ఉన్నారు. A, E, D లు ఒక రేఖపై లేరు. అపుడు పచ్చిక బయలు మూలల వద్ద కూర్చున్న వారు

(1) A, C, D, E (2) A, B, C, D (3) B, C, D, E (4) B, A, D, E

56. A goes 500 meters straight from his house. He turns to his left and walks 1 km. He then goes $1\frac{1}{2}$ km after turning to his right to reach his office. If his office is located in North – East direction from his house, then the direction in which A started moving initially from his house and the shortest distance from his house to his office is

(1) South – East, 2 km (2) North, 2 km
(3) East, $\sqrt{5}$ km (4) West, $\sqrt{5}$ km

తన ఇంటి నుండి A నేరుగా 500 మీటర్ల లో వెళతాడు. తన ఎడమచేతి వైపు తిరిగి అతడు 1 కి. మీ. నడుస్తాడు. ఆ తరువాత తన కుడిచేతి వైపు తిరిగి అతడు $1\frac{1}{2}$ కి. మీ. వెళ్ళి తన కార్యాలయాన్ని చేరుకుంటాడు. అతని కార్యాలయం తన ఇంటి నుండి ఈశాన్య దిశలో ఉంటే, తన ఇంటి నుండి A ప్రారంభంలో ఏ దిశలో బయలుదేరాడో ఆ దిశ మరియు తన ఇంటినుండి తన కార్యాలయానికి గల కనిష్ఠ దూరం.

(1) ఆగ్నేయం, 2 కి. మీ. (2) ఉత్తరం, 2 కి. మీ.
(3) తూర్పు, $\sqrt{5}$ కి. మీ. (4) పడమర, $\sqrt{5}$ కి. మీ.

57. 6 Students $S_1, S_2, S_3, S_4, S_5, S_6$ wrote an entrance exam and the following is the information regarding their marks. Sum of the marks of all is 1000. $S_3$ got more marks than $S_4$ but less than $S_2$. $S_6$ got the least marks among them. 400 marks is the highest mark and 60 marks is the least mark among these six students. The position of the student having highest marks is 1 and the position of the student having least mark is 6. If $S_1$ got 400 marks, $S_5$'s position in the list is 2nd from the last, the average marks of last 3 students is 95, then the total marks of $S_2$ and $S_3$ is

6 గురు వ్యక్తులు $S_1, S_2, S_3, S_4, S_5$ మరియు $S_6$ లు ఒక ప్రవేశ పరీక్ష వ్రాసారు. వారి మార్కులకు సంబంధించిన వివరాలు ఈ దిగువన ఇవ్వబడినవి. అందరి మార్కుల మొత్తం 1000. $S_3$ కి వచ్చిన మార్కులు $S_4$ కంటే ఎక్కువ కానీ $S_2$ కంటే తక్కువ. అందరికంటే $S_6$ తక్కువ మార్కులు పొందాడు. ఈ 6 మందిలో గరిష్ఠ మార్కులు 400 మరియు కనిష్ఠ మార్కులు 60. గరిష్ఠ మార్కులు పొందిన విద్యార్థి స్థానం 1 మరియు కనిష్ఠ మార్కులు పొందిన విద్యార్థి స్థానం 6. $S_1$ 400 మార్కులు పొంది, $S_5$ చివర నుండి రెండవ స్థానములో ఉండి, చివరి ముగ్గురి సరాసరి మార్కులు 95 అయితే, $S_2$ మరియు $S_3$ ల మొత్తం మార్కులు.

(1) 225 (2) 185 (3) 315 (4) 200

58. Each statement is followed by two arguments numbered I and II. Decide which of the arguments is a strong argument and which is a weak argument.

**Statement :** Should there be blended learning in education system ?

**Arguments :** I. Yes. This method allows students to work at their own pace, ensuring that they fully understand new concepts.

II. No. Possession of electronic gadgets in classroom and access to social media diverts most of the students from the actual concepts and lessons.

(1) Only I is strong. (2) Only II is strong.
(3) Both I and II are strong. (4) Both I and II are weak.

ప్రతీ ప్రవచనం వెంట I, II గా చూపబడిన రెండు వాదనలు ఉంటాయి. ఆ వాదనలలో ఏది బలమైనదో, ఏది బలహీనమైనదో నిర్ణయించాలి.

**ప్రవచనం :** విద్యావ్యవస్థలో బ్లెండెడ్ లెర్నింగ్ ఉండవలసినదేనా ?

**వాదనలు :** I. అవును. ఈ పద్ధతి కొత్త భావనలను పూర్తిగా అవగాహన చేసుకోవడానికి భరోసానిస్తూ, విద్యార్థులు వారిస్థాయిలో అభ్యసించడానికి అనుమతిస్తుంది.

II. కాదు. తరగతిగదిలో ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను కలిగి ఉండటం వల్ల, సోషియల్ మీడియా చెంతనుండటం వల్ల అవి చాలా మంది విద్యార్థులను వారికి కావలసిన భావనలు, పాఠాల నుండి వారిని పక్కకు మళ్ళిస్తాయి.

(1) I మాత్రమే బలమమైనది (2) II మాత్రమే బలమమైనది
(3) I మరియు II లు రెండు బలమమైనవి (4) I మరియు II లు రెండు బలహీనమైనవి

59. Each statement is followed by two arguments numbered I and II. Decide which of the arguments is a strong argument and which is a weak argument.

**Statement :** Should there be high level of violence in films in the name of entertainment?

**Arguments :** I. No. Exposure to high level of violence causes behavioural changes in human attitude particularly in children and youth there by developing criminal thoughts in mind.

II. Yes. When the story demands the film makers have no other go

(1) Only I is strong. (2) Only II is strong.
(3) Both I and II are strong. (4) Both I and II are weak.

ప్రతీ ప్రవచనం వెంట I, II గా చూపబడిన రెండు వాదనలు ఉంటాయి. ఆ వాదనలలో ఏది బలమైనదో, ఏది బలహీనమైనదో నిర్ణయించాలి.

**ప్రవచనం :** వినోదంపేరుతో సినిమాలలో హింస అత్యధిక స్థాయిలో ఉండవలసిందేనా?

**వాదనలు :** I. లేదు. అత్యధిక స్థాయిలో ఉన్న హింస తన అవగాహనలోనికి రావడంవల్ల మానవవైఖరిలో ముఖ్యంగా పిల్లలు మరియు యువత వైఖరిలో ప్రవర్తన పరమైన మార్పులుచోటు చేసుకుంటాయి. దాని వల్ల వారి మనస్సులో నేరపూరిత ఆలోచనలు మొదలౌతాయి.

II. అవును. కథకు అత్యవసరమైనపుడు నిర్మాతలకు వేరే దారి ఉండదు.

(1) I మాత్రమే బలమైనది (2) II మాత్రమే బలమైనది
(3) I మరియు II లు రెండు బలమైనవి (4) I మరియు II లు రెండు బలహీనమైనవి

60. A Person facing West moves 30 meters towards West and then moves a distance of 80 meters North and later moves 30 meters towards West again. The distance of its final position from the starting point is

(1) 90 m (2) 85 m (3) 100 m (4) 105 m

పడమర దిక్కును చూస్తున్న ఒక వ్యక్తి 30 మీటర్లు పడమర వైపుకు నడిచి దాని తరువాత 80 మీటర్లు ఉత్తరం వైపునకు నడిచి మరలా 30 మీటర్లు పడమరవైపుకు నడిచాడు. ప్రారంభ స్థానం నుండి అతను చివర చేరుకున్న స్థానానికి మధ్యగల దూరం.

(1) 90 మీ. (2) 85 మీ. (3) 100 మీ. (4) 105 మీ.

61. In this question, a statement which is to be taken as true is given and it is followed by two assumptions numbered I & II. Decide which of the assumption (s) is (are) implicit of the statement.

**Statement :** An instruction on the hall ticket for a competitive examination is "Every candidate has to be in the examination hall before the examination commences. Not even a late by 1 min is allowed."

**Assumptions :** I. If not mentioned in hall ticket, candidates may come to the exam at any time as per their wish.

II. In a Competitive examination, every candidate should be given equal chance of writing the exam so as to filter the meritorious students.

(1) Only assumption I is implicit. (2) Only assumption II is implicit.

(3) Both assumptions I & II are implicit. (4) Neither I nor II is implicit.

ఈ క్రింది ప్రశ్నలో నిజమని భావించవలసిన ఒక ప్రవచనం దాని వెంబడి రెండు భావనలు ఉంటాయి. ఏ భావన (లు) ఆ ప్రవచనంలో దాగినదో/దాగినవో గుర్తించండి.

**ప్రవచనం :** ఒక పోటీ పరీక్ష యొక్క హాల్ టికెట్ పైగల సూచన ఇలా వుంది. "పరీక్ష మొదలు కావడానికి ముందే ప్రతి అభ్యర్థి పరీక్ష గదిలో ఉండాలి. ఒక నిముషము ఆలస్యాన్ని కూడా అనుమతించరు".

**భావనలు :** I. అది వ్రాయకపోతే, అభ్యర్థులు వారి ఇష్టానుసారం ఏ సమయములోనైన పరీక్షకు వస్తారు

II. ఒక పోటీ పరీక్షలో ప్రతిభ గల అభ్యర్థులను వడబోయడానికి ప్రతి అభ్యర్థికి పరీక్ష వ్రాయడానికి సమాన అవకాశం ఇవ్వవలసి ఉంటుంది.

(1) I మాత్రమే దాగి ఉంది (2) II మాత్రమే దాగి ఉంది

(3) I, II లు రెండూ దాగి ఉన్నాయి (4) I లేదా II ఏదీ దాగి ఉండదు

---

62. In this question, a statement which is to be taken as true is given and it is followed by two assumptions numbered I & II. Decide which of the assumption (s) is (are) implicit of the statement.

**Statement :** The national education policy brings major changes in the education system.

**Assumptions :** I. Present education system is not supporting the needs of the nation.

II. Present education system is teacher centric.

(1) Only assumption I is implicit. (2) Only assumption II is implicit.

(3) Both I & II are implicit. (4) Neither I nor II is implicit.

ఈ క్రింది ప్రశ్నలో నిజమని భావించవలసిన ఒక ప్రవచనం దాని వెంబడి రెండు భావనలు ఉంటాయి. ఏ భావన (లు) ఆ ప్రవచనంలో దాగినదో/దాగినవో గుర్తించండి.

**ప్రవచనం :** విద్యా రంగంలో జాతీయ విద్యా విధానం మెరుగైన మార్పులను తీసుకు వస్తుంది

**భావనలు :** I. దేశ అవసరాలను ప్రస్తుత విద్యా విధానం తీర్చటం లేదు

II. ఉపాధ్యాయుడు కేంద్రంగా ప్రస్తుత విద్యా వ్యవస్థ పని చేస్తోంది

(1) I మాత్రమే దాగి ఉంది (2) II మాత్రమే దాగి ఉంది

(3) I, II లు రెండూ దాగి ఉన్నాయి (4) I లేదా II ఏదీ దాగి ఉండదు

63. **Directions :** In this question a statement is given followed by two conclusions that can be derived from the statement either directly or indirectly or may not be derived. Which conclusion (s) follow (s) from the statement ?

**Statement :** One of the prime ministers of India said, "Wastage of anything is crime. Wastage of food is double crime."

**Conclusions :** I. The issue of food wastage is of high importance to fight hunger, raise income and improve food security in India.

II. Food wastage is morally wrong because there are many people who are hungry simply because they have no food.

(1) only I follows.
(2) only II follows.
(3) Both I & II follows.
(4) Neither I nor II follows.

**సూచనలు :** ఈ ప్రశ్నలో ఒక ప్రవచనం వెంబడి రెండు తీర్మానాలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ ప్రవచనం నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వచ్చే తీర్మానాలు కావచ్చు లేదా ప్రవచనం నుండి వచ్చిన తీర్మానాలు కాకపోవచ్చు. ఏ తీర్మానాలు ప్రవచనమును అనుసరిస్తాయో గుర్తించండి.

**ప్రవచనం :** భారతదేశం యొక్క ఒక ప్రధాని అన్నాడు, "దేనినైనా వృధా చేయడం నేరం. ఆహారాన్ని వృధా చేయడం రెట్టింపు నేరం".

**తీర్మానాలు :** I. భారతదేశంలో ఆకలిని జయించడంలో, ఆదాయాన్ని పెంచడంలో మరియు ఆహార భద్రతను పెంచడంలో ఆహారాన్ని వృధా చేయడం అనే అంశం చాలా ప్రాముఖ్యతను కల్గి ఉంది.

II. ఆహారాన్ని వృధా చేయడం అనేది నైతికంగా తప్పు ఎందుకంటే ఆహారం లేని కారణంగా చాలా మంది ప్రజలు పస్తులుంటున్నారు.

(1) I మాత్రమే అనుసరిస్తుంది
(2) II మాత్రమే అనుసరిస్తుంది
(3) I & II లు రెండూ అనుసరిస్తాయి
(4) I & II లు రెండూ అనుసరించవు

64. **Directions :** In this question a statement is given followed by two conclusions that can be derived from the statement either directly or indirectly or may not be derived. Which conclusion (s) follow (s) from the statement ?

**Statement :** 'Marriages are made in Heaven.'

**Conclusions :** I. It is a divine power that ultimately decides who should marry whom.

II. Marriages are made in heaven before the couple even meet on earth.

(1) Only I follows.
(2) Only II follows.
(3) Both I & II follows.
(4) Neither I nor II follows.

**సూచనలు :** ఈ ప్రశ్నలో ఒక ప్రవచనం వెంబడి రెండు తీర్మానాలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ ప్రవచనం నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వచ్చే తీర్మానాలు కావచ్చు లేదా ప్రవచనం నుండి వచ్చిన తీర్మానాలు కాకపోవచ్చు. ఏ తీర్మానాలు ప్రవచనమును అనుసరిస్తాయో గుర్తించండి.

**ప్రవచనం :** 'వివాహాలు స్వర్గంలో జరుగుతాయి'.

**తీర్మానాలు :** I. ఎవరు ఎవరిని వివాహమాడాలో అంతిమంగా నిర్ణయించేది ఒక దైవశక్తి

II. ఒక జంట భూమి పై కలవకముందే స్వర్గంలో వారి వివాహాలు జరిగి ఉంటాయి.

(1) I మాత్రమే అనుసరిస్తుంది
(2) II మాత్రమే అనుసరిస్తుంది
(3) I & II లు రెండూ అనుసరిస్తాయి
(4) I & II లు రెండూ అనుసరించవు

65. **Directions :** Decide whether the data provided in the two statements given under the question is sufficient to answer the question or not. Given option

(1) if the data in statement I alone is sufficient to answer the question;

(2) if the data in statement II alone is sufficient to answer the question;

(3) if the data in both the statements I & II together is sufficient to answer the question;

(4) if the data in both the statements I & II together is not sufficient to answer the question.

Is the product $xy$ an irrational number ?

I: $x$ is an irrational number.

II: $y$ is an irrational number.

**సూచనలు :** ఈ ప్రశ్నదిగువన ఇచ్చిన రెండు ప్రవచనాలలో ఉన్న సమాచారం ఆ ప్రశ్నకు సమాధానాన్ని ఇవ్వడానికి తగినవో కాదో నిర్ణయించండి.

కేవలం ప్రవచనం I లోని సమాచారం మాత్రమే ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (1) అనీ;

కేవలం ప్రవచనం II లోని సమాచారం మాత్రమే ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (2) అనీ;

ప్రవచనం I & II లలోని సమాచారం కలిసి ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (3) అనీ;

ప్రవచనం I & II లలోని సమాచారం కలిసినా ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినవికాకపోతే (4) అనీ,

మీ ఐచ్ఛికాన్ని గుర్తించండి.

లబ్దం $xy$ ఒక కరణీయ సంఖ్య అవుతుందా?

I: $x$ ఒక కరణీయ సంఖ్య.

II: $y$ ఒక కరణీయ సంఖ్య.

66. **Directions :** Decide whether the data provided in the two statements given under the question is sufficient to answer the question or not. Given option

(1) if the data in statement I alone is sufficient to answer the question;

(2) if the data in statement II alone is sufficient to answer the question;

(3) if the data in both the statements I & II together is sufficient to answer the question;

(4) if the data in both the statements I & II together is not sufficient to answer the question.

What is the perimeter of the circle ?

I. The centre (0,0) of the circle is at a distance of 5 units from the point P (3, 4)

II. The images of P with respect to both $x$-axis and $y$-axis lie on the circle

**సూచనలు :** ఈ ప్రశ్నదిగువన ఇచ్చిన రెండు ప్రవచనాలలో ఉన్న సమాచారం ఆ ప్రశ్నకు సమాధానాన్ని ఇవ్వడానికి తగినవో కాదో నిర్ణయించండి.

కేవలం ప్రవచనం I లోని సమాచారం మాత్రమే ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (1) అనీ;

కేవలం ప్రవచనం II లోని సమాచారం మాత్రమే ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (2) అనీ;

ప్రవచనం I & II లలోని సమాచారం కలిసి ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినదైతే (3) అనీ;

ప్రవచనం I & II లలోని సమాచారం కలిసినా ప్రశ్నకు సమాధానము ఇవ్వడానికి తగినవికాకపోతే (4) అనీ,

మీ ఐచ్ఛికాన్ని గుర్తించండి.

వృత్త పరిధి ఎంత ?

I. వృత్త కేంద్రం (0,0) బిందువు P (3, 4) నుండి 5 యూనిట్ల దూరంలో ఉంది

II. $x$ మరియు $y$ అక్షాల దృష్ట్యా P యొక్క ప్రతిబింబాలు వృత్తంపై ఉంటాయి

67. **Directions** : Consider the following information and answer the question given below

For the selection of a manager in a company, the following are the conditions to be satisfied.

A Candidate

(a) must be a graduate with a minimum of 60% marks

(b) as on 1st July 2022, must have less than 30 years

(c) must have at least 50% marks in X class

(d) must have a diploma / degree / P.G degree in management

(e) must have minimum 1 year work experience.

In case a Candidate satisfies all the above conditions, except

I. (e) above, he must have 60% and above at X class and P.G degree in management

II. (a) above, he must have minimum 2 years of work experience.

If any information is not known, then such case will be referred to CEO.

Mr. X was born on 15th August 1995, and has graduation and P.G degree in management. He has $1\frac{1}{2}$ years of work experience. During his academic career from XI standard he got 75% marks. Then Mr. X

(1) Can be recruited as manager

(2) Can not be recruited since only one condition is not satisfied

(3) Can not be recruited because he does not have minimum 2 years work experience

(4) Will be referred to CEO

**సూచనలు** : ఈ క్రింది వివరాలను ఈ క్రింది ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి పరిశీలించండి.

ఒక కంపెనీ లో మేనేజర్ ని ఎన్నుకోవడానికి ఈ క్రింది నియమాలు తృప్తి పరచాలి.

ఒక అభ్యర్థి

(a) కనీసం 60% మార్కులతో పట్టభద్రుడై ఉండాలి

(b) వయస్సు July 1, 2022 నాటికి 30 సంవత్సరాలలోపు ఉండాలి

(c) పదవ తరగతిలో కనీసం 50% మార్కులు కలిగి ఉండాలి

(d) మేనేజ్మెంట్ లో డిప్లొమా /పట్టభద్రుడు(degree)/ P.G పట్టా కల్గి ఉండాలి

(e) కనీసం ఒక సంవత్సరం పనిలో అనుభవం ఉండాలి.

ఒక అభ్యర్థి పైన చెప్పినవన్నీ తృప్తి పరిచి

I. (e) ని తృప్తిపరచక పోతే, పదవ తరగతిలో 60% లేక అంతకంటే ఎక్కువ మార్కులు మరియు మేనేజ్మెంట్ లో P.G పట్టా తప్పక ఉండాలి

II. (a) ని తృప్తి పరచక పోతే, అతనికి కనీసం 2 సంవత్సరాల పని అనుభవం ఉండాలి

ఒక అభ్యర్థి యొక్క ఏవైనా వివరాలు తెలియకపోతే, అలాంటి అభ్యర్థన CEO సంప్రదింపుకు పంపబడుతుంది.

Mr. X ఆగస్టు 15, 1995 న పుట్టాడు మరియు మేనేజ్మెంట్ లో పట్టభద్రుడు మరియు P.G పట్టా పొంది ఉన్నాడు. అతనికి $1\frac{1}{2}$ సంవత్సరాల పని అనుభవం ఉంది. XI తరగతి నుండి అతని విద్యాగమనంలో 75% మార్కులు పొందాడు. అప్పుడు Mr. X ను

(1) మేనేజర్ గా నియమించడానికి ఎన్నుకోవచ్చు

(2) ఒకే ఒక నియమం తృప్తి పరచలేదు కనుక ఎన్నుకోలేము

(3) కనీసం 2 సంవత్సరాల పని అనుభవం లేదు కనుక, ఎన్నుకోలేము

(4) CEO సంప్రదింపుకు పంపబడాలి

68. **Directions** : Consider the following information and answer the question given below :

For the selection of a manager in a company, the following are the conditions to be satisfied. A Candidate

(a) must be a graduate with a minimum of 60% marks

(b) as on 1st July 2022, must have less than 30 years

(c) must have at least 50% marks in X class

(d) must have a diploma / degree / P.G degree in management

(e) must have minimum 1 year work experience.

In case a Candidate satisfies all the above conditions, except

I. (e) above, he must have 60% and above at X class and P.G degree in management

II. (a) above, he must have minimum 2 years of work experience.

If any information is not known, then such case will be referred to CEO.

Mr. Y was a 1st class student throught his academic career and completed his 25th birth day on 2nd September 2017. Prior to applying for this post of manager, he worked as assistant manager from 1st July 2018 to 3rd August 2019. He had a diploma in management from IIM. Then Mr. Y

(1) Can be appointed as manager

(2) Can not be appointed as he is above 30 years of age

(3) Can not be appointed as he does not have 2 years work experience

(4) Can be refered to CEO

**సూచనలు** : ఈ క్రింది వివరాలను ఈ ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి పరిశీలించండి.

ఒక కంపెనీ లో మేనేజర్ ని ఎన్నుకోవడానికి ఈ క్రింది నియమాలు తృప్తి పరచాలి.

ఒక అభ్యర్ధి

(a) కనీసం 60% మార్కులతో పట్టభద్రుడై ఉండాలి

(b) వయస్సు July 1, 2022 నాటికి 30 సంవత్సరాలలోపు ఉండాలి

(c) పదవ తరగతిలో కనీసం 50% మార్కులు కలిగి ఉండాలి

(d) మేనేజ్మెంట్ లో డిప్లొమా /పట్టభద్రుడు(degree)/ P.G పట్టా కల్గి ఉండాలి

(e) కనీసం ఒక సంవత్సరం పనిలో అనుభవం ఉండాలి.

ఒక అభ్యర్ధి పైన చెప్పినవన్నీ తృప్తి పరిచి

I. (e) ని తృప్తిపరచక పోతే, పదవ తరగతిలో 60% లేక అంతకంటే ఎక్కువ మార్కులు మరియు మేనేజ్మెంట్ లో P.G పట్టా తప్పక ఉండాలి

II. (a) ని తృప్తి పరచక పోతే, అతనికి కనీసం 2 సంవత్సరాల పని అనుభవం ఉండాలి

ఒక అభ్యర్ధి యొక్క ఏవైనా వివరాలు తెలియకపోతే, అలాంటి అభ్యర్ధన CEO సంప్రదింపుకు పంపబడుతుంది.

Mr. Y అతని విద్యాగమనంలో ఎప్పుడూ మొదటి తరగతి విద్యార్థిగా ఉండేవాడు మరియు సెప్టెంబర్ 2, 2017 న 25 వ పుట్టిన రోజు పూర్తి చేసుకున్నాడు. ఈ మేనేజర్ ఉద్యోగానికి అభ్యర్ధించడానికి ముందు అతను ఉప మేనేజర్ గా జూలై 1, 2018 నుండి ఆగస్ట్ 3, 2019 వరకు పనిచేశాడు. IIM నుండి అతనికి మేనేజ్మెంట్లో డిప్లొమా ఉంది. అప్పుడు Mr. Y ని

(1) మేనేజర్గా నియమించవచ్చు

(2) అతనికి 30 సంవత్సరాలు పైన ఉన్నాయి కనుక మేనేజర్గా నియమించలేము

(3) 2 సంవత్సరాల అనుభవం లేదు కనుక మేనేజర్గా నియమించలేము

(4) CEO సంప్రదింపుకు పంపవచ్చు

69. Study the following information carefully and answer the questions given below.
There is a family of 8 members A, B, C, D, E, F, G, H. D is the grand-son of F. G is the son-in-law of C. F is the mother of B. A is the wife of B. H is the daughter of C and mother of D. E is the daughter of A.
Who is the father of D ?
క్రింది సమాచారాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేసి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.
A, B, C, D, E, F, G, H అనే 8 మంది సభ్యులు గల ఒక కుటుంబం ఉంది. F యొక్క మనవడు D. C యొక్క అల్లుడు G. B యొక్క తల్లి F. B యొక్క భార్య A. C యొక్క కూతురు మరియు D యొక్క తల్లి H. A యొక్క కూతురు E.
D యొక్క తండ్రి ఎవరు ?

(1) C (2) B (3) D (4) G

---

70. **Assertion (A) :** Antibiotics do not treat the Corona infection.
**Reason (R) :** Corona is a virus; not a bacteria.
Choose the correct option from the following:
(1) (A) is true, (R) is true and (R) is the correct explanation of (A)
(2) (A) is true, (R) is true but (R) is not the correct explanation of (A)
(3) (A) is True but (R) is False
(4) (A) is False but (R) is True

**నిశ్చితత్వం (A) :** యాంటీబయాటిక్స్ కరోనా అంటురోగమును నయం చేయవు.
**కారణం (R) :** కరోనా అనేది ఒక వైరస్; బ్యాక్టీరియా కాదు.
ఈ క్రింది వాటిలో నుండి సరి అయిన సమాధానమును ఎంచుకోండి:
(1) (A), (R) లు సత్యములు మరియు (R) అనేది (A) కు సరియైన వివరణ
(2) (A), (R) లు సత్యములు, కానీ (R) అనేది (A) కు సరియైన వివరణ కాదు
(3) (A) సత్యము కానీ (R) సత్యము కాదు
(4) (A) సత్యము కాదు కానీ (R) సత్యము

---

71. Six persons $P_1$, $P_2$, $P_3$, $P_4$, $P_5$ and $P_6$ live one on each floor in a building having six floors numbered from bottom to top. $P_3$ lives in a floor immediately below the floor of $P_1$. $P_5$ lives in the floor immediately below the floor of $P_4$. Three people live between the floors of $P_6$ and $P_5$. $P_2$ does not live in the top most floor. $P_1$ does not show interest to live on any floor below the floor of $P_4$. $P_5$ and $P_6$ live on the even numbered floors. Then the persons $P_1$ and $P_2$ respectively live in the floors.
క్రింద నుండి పైకి 1నుండి 6 వరకు అంతస్తులు గల భవనంలో ఆరుగురు వ్యక్తులు $P_1$, $P_2$, $P_3$, $P_4$, $P_5$ మరియు $P_6$ లు ఒక్కొక్కరు చొప్పున నివసిస్తున్నారు. $P_1$ ఉన్న అంతస్తుకు వెను వెంటనే క్రింద ఉన్న అంతస్తులో $P_3$ ఉంటాడు. $P_4$ ఉన్న అంతస్తుకు వెను వెంటనే క్రింద ఉన్న అంతస్తులో $P_5$ ఉంటాడు. $P_6$ మరియు $P_5$ లు ఉన్న అంతస్తుల మధ్యలో ముగ్గురు వ్యక్తులు నివసిస్తున్నారు. అన్నింటికన్నా పైన ఉన్న అంతస్తులో $P_2$ నివసించడు. $P_4$ ఉన్న అంతస్తుకు క్రింద ఉన్న ఏ అంతస్తులోను ఉండానికి $P_1$ ఆసక్తి చూపడు. $P_5$ మరియు $P_6$ లు సరిసంఖ్య గల అంతస్తులలో జీవిస్తున్నారు. అయితే $P_1$ మరియు $P_2$ లు నివసించే అంతస్తుల సంఖ్యలు

(1) 5 & 1 (2) 3 & 5 (3) 2 & 5 (4) 4 & 5

72. Read the statements and mark the correct answer.

**Statement I :** The prices of petrol products have increased substantially during the past few months in India

**Statement II :** The prices of many goods in India are increasing now-a-days

These statements may have a cause and effect relationship or may have independent causes or be the effects of independent causes.

(1) I is cause and II is effect
(2) II is cause and I is effect
(3) I, II are effects of independent causes
(4) I, II are causes of independent effects

ప్రవచనాలను చదివి సరియైన సమాధానాన్ని గుర్తించుము.

**ప్రవచనం I :** భారత దేశంలో గత కొన్ని నెలలుగా, పెట్రోలు ఉత్పత్తుల ధరలు గణనీయంగా పెరిగాయి

**ప్రవచనం II :** ఈ మధ్య కాలంలో భారత దేశంలో చాలా వస్తువుల ధరలు పెరుగుతున్నాయి.

ఈ ప్రవచనాలు కారణము మరియు ప్రభావం అనే సంబంధాన్ని కలిగి ఉండవచ్చు లేదా స్వతంత్ర కారణాలు కావచ్చు లేదా ఏదైనా కారణాలకు ప్రభావాలు కావచ్చు.

(1) I కారణం II ప్రభావం
(2) II కారణం I ప్రభావం
(3) I, II లు రెండు స్వతంత్ర కారణాల ప్రభావాలు
(4) I, II లు రెండు స్వతంత్ర ప్రభావాల కారణాలు

73. If the English alphabet is coded with numbers from 1 to 26 starting from the last letter to the first letter. A meaningful word is hidden in the codes given in the following options. That code is

ఆంగ్ల వర్ణమాలలో అక్షరాలను ఆఖరి అక్షరం నుండి మొదటి అక్షరం వరకు 1 నుండి 26 వరకు గల సంఖ్యలతో గుర్తించారు. క్రింది ఇచ్చిన ఐచ్ఛికాలలో గుప్త భాషలో దాగి ఉన్న ఒక అర్థవంతమైన పదం దాగి ఉంది . ఆ గుప్తపదం

(1) 8-18-22-14-11-15
(2) 11-12-13-23-2-26
(3) 8-7-9-14-22-26
(4) 8-18-14-11-15-22

74. **Assertion (A) :** Now-a-days, knee pain is a common complaint. Knee replacement is a boon for such sufferers.

**Reason (R) :** Necessity is the mother of invention.

Choose the correct option from the following :

(1) (A) is true, (R) is true and (R) is the correct explanation of (A)
(2) (A) is true, (R) is true but (R) is not the correct explanation of (A)
(3) (A) is True but (R) is False
(4) (A) is False but (R) is True

**నిశ్చితత్వం (A) :** ఈ రోజుల్లో మోకాలి నొప్పి సాధారణ ఫిర్యాదు అలా బాధ పడేవారికి మోకాలి మార్పిడి ఒక వరం.

**కారణం (R) :** అవసరం ఆవిష్కరణకు తల్లి వంటిది.

ఈ క్రింది వాటిలో నుండి సరి అయిన సమాధానమును ఎంచుకోండి:

(1) (A), (R) లు సత్యములు మరియు (R) అనేది (A) కు సరియైన వివరణ
(2) (A), (R) లు సత్యములు, కానీ (R) అనేది (A) కు సరియైన వివరణ కాదు
(3) (A) సత్యము కానీ (R) సత్యము కాదు
(4) (A) సత్యము కాదు కానీ (R) సత్యము

